# పంచరంగుల చిలక

*భర్త గొప్ప ఉద్యోగి, సంపన్నుడు, అందగాడు, గొప్పవాడు కావాలని స్త్రీ కోరుతుంది. అవి అన్నీ కలవాడు లభించిన తర్వాత ఆశించిన సుఖాలకు దూరం అవుతుంది. అతని స్టేటస్‌లో ఆమె భాగం అతి స్వల్పం. భార్య అందాన్ని అనుభవిస్తూనే శంకించడం కొందరికి అలవాటు. అలాటి వారి చేతులలో భార్య పంచరంగుల చిలకమాత్రమే.*

'మురళీకృష్ణ'

"మాంగల్యం తంతునానేన . . . మమ జీవన హేతునా..." అన్న పురోహితుడి వేద మంత్రాలు, "మంగళవాద్యం వాయించండోయ్" అంటూ వాద్యగాళ్ళను పురమాయించే పెళ్ళిపెద్దల కేకలు, "అక్షింతలు వేసి ఆశీర్వదించండి బాబూ!" అని అక్షింతలు ఇస్తూ పలికే బ్రాహ్మడి మాటలు . . . చిన్న పిల్లల గోల . . . పెద్దల హడావుడి . . . రణగొణ ధ్వని . . . పట్టుచీరెల రెపరెపలు . . . వీధిలో అందరికీ కట్టిన స్పీకర్‌లోనుండి వినవచ్చే సంగీతపు హోరు — వీటన్నింటి మధ్య ఎలాంటి చప్పుడు పట్టించుకోక, శరీరం పులకరించే అనుభూతితో — మంగళమాంత్రాన్ని బాగా బిగించి, సుజాత మెడలో మూడు ముళ్ళు వేశాడు హరనాథ్! అనుకొన్న ముహూర్తంలో సలక్షణంగా జరిగిపోయింది మిత్రుడి పెళ్ళి. 'వచ్చిన పని అయింది కదా' అని ముహూర్తం అయీ అవగానే, మిత్రబృందంలోని ధర్మరాజులు కొందరు విడిదింటి మేడమీద మూలగదులు వెతుక్కొన్నారు. "సినీవాలీ"లు కొందరు మార్నింగ్‌షో కోసం థియేటర్లు అన్వేషిస్తూ విశాఖపట్నం వీథులమీద పడ్డారు. గత రాత్రి ప్రయాణం మూలంగా బద్ధకంగా ఉండటంచేత, ఎక్కడో ఓ మూల కాసేపు మేను వాల్చుదామని అనిపించినా, వాళ్ళ బలవంతంమీద సినిమాకు పడక తప్పలేదు. కాని థియేటర్‌కు వెళ్ళాక అనిపించింది, రావటం చాలా మంచిదని! — కారణం ప్రభాకర్ కనిపించటం! దాదాపు పది సంవత్సరాల తర్వాత కన్పించిన నన్ను చూచి అమాంతం కౌగలించుకొన్నంత పనిచేశాడు. ఇద్దరికీ చాలా సంతోషంకలిగింది. కుశల ప్రశ్న పరంపరలయ్యాక, పక్కనున్న ఫ్రెండ్స్‌కి పరిచయం చేశాడు.

సినిమా టైమ్ కాగానే, అందరు థియేటర్‌లోకి వెళ్ళి కూర్చున్నాము. . . దీపాలు ఆరిపోయాయి. సినిమాతారల చర్మ సౌందర్య కారణాలను గూర్చిన ప్రకటనలు ఏవో వేయసాగారు . . . కాని మేము శ్రద్ధ చూపలేదు. చిన్ననాటి ముచ్చట్లు ఎన్నో నెమరువేసుకొన్నాం! . . . నేనూ, ప్రభాకర్ ఫస్టు ఫారమ్ నుంచి పి. యు. సి. వరకు క్లాసు మేట్స్‌మి. ఆ రోజుల్లో చాలా సన్నిహితంగా మెలిగేవాళ్ళం! చిన్న తనంలోనే తల్లీ, దండ్రీపోగా, ప్రభాకర్, అతడి చెల్లెలు పద్మలత నెల్లూరులో వాళ్ళ మామయ్య గారింట్లో ఉండి చదువుకొనేవారు. ప్రతి రోజూ ఉదయం నేను వారింటికెళ్ళడం, అక్కడినుండి ప్రభాకర్‌తో కలిసి వెళ్ళడం — తిరిగి సాయంత్రం అలాగే రావడం నిత్యకృత్యంగా జరిగేవి! మాతోబాటు అప్పుడప్పుడు పద్మలత కూడా వస్తూండేది. . .

"ప్రభాకర్! సంవత్సరం క్రితం మా సిస్టర్ పద్మలత కన్పించినప్పుడు మాటలమధ్య, నీవు బెంగుళూరులో ఉంటున్నట్లు చెప్పింది. మరి వైజాగ్‌కి బదిలీ అయి ఎన్నాళ్ళయిందోయ్?" అన్నాను.

"ఇటీవలే, సుమారు ఓ ఆరుమాసాల క్రితం . . .!" పద్మలత మాట రాగానే, అప్పటి వరకు కులాసాగా ఉన్నవాడల్లా ఉన్నట్టుండి కుంచించుకుపోయాడు. పెదవులలోనే ఏదో అస్పష్టంగా గొణుక్కున్నాడు. సరిగా తెలియలేదు.

"పద్మలత కులాసాగా ఉందా?" అన్న ప్రశ్న నా నోటి చివరిదాకా వచ్చింది. కానీ అతడి వాలకం చూచి అడగలేకపోయాను . . . సంభాషణ ముగించి, కొద్దిసేపు తెరవైపు చూశాను. సినిమా అంత ఇంటరెస్టింగ్‌గా లేదు. సినిమాకన్నా పద్మలత నా ఆలోచనల నాక్రమించుకొంది. సుమారు ఓ సంవత్సరం క్రితం నేను హైదరాబాద్‌లో ఉన్నప్పుడు ఓ రోజు రైల్వే ప్లాటుఫారమ్ మీద జరిగిన సంఘటన నా కళ్ళముందు కదిలింది.

ఆ సంఘటన ఇప్పటికీ నాకు బాగా జ్ఞాపకం ఉంది. అది గుర్తుకు వచ్చినప్పుడల్లా ఎంతో విచారం కలుగుతుంది.

ఆ రోజు . . .

* * *

సాయంత్రం ఆరుగంటలయింది.

రంగు రంగుల నియాన్ దీపాల వెలుగులో మెరిసిపోతూంది సికింద్రాబాద్ స్టేషన్. 'రెండు వారాలపాటు బంధువులతోటీ, స్నేహితులతోటీ హాయిగా గడిపి రావచ్చుకదా' అన్న ఉత్సాహంతో హుషారుగా ఈల వేసుకొంటూ, ప్లాట్‌ఫారమ్ మీదికి వచ్చాను. ఆ ఉత్సాహంలో చేతిలోని సూట్‌కేసు బరువనిపించలేదు, సరికదా, మనసుతోబాటు అదీ తేలికగా ఉన్నట్లనిపించింది. నేను స్టేషనుకు చేరకముందే, హైదరాబాదు, మద్రాసు ఎక్స్‌ప్రెస్ ప్లాటుఫారమ్ మీదికి వచ్చి ఆగినట్లుంది. . . త్వరత్వరగా అంగలేస్తూ స్లీపర్ కోచ్ దగ్గిరికి పరుగెత్తాను. కండక్టరుకు టికెట్ చూపించి, బెర్తు నెంబర్ నోట్ చేయించుకొని కంపార్టుమెంటులోనికి వెళ్ళబోయాను. కుడిచేతిలో సూట్‌కేసు తీసుకొని, మరోచేత్తో డోర్ పట్టుకొని పెట్టెలోనికి ఎక్కబోతున్నవాడినల్లా, అలాగే నిలబడ్డాను, ఒక్క క్షణం, కంటి కెదురుగా ఓ అందాల రాశి కన్పించడంతో! కంపార్టుమెంట్ లోనికి పెట్టిన అడుగు వెనక్కు తీసుకొని చేతిలోని సూట్‌కేసు ప్లాట్‌ఫారమ్‌పై దించి, అలాగే నిల్చున్నాను మరి కాసేపు.

"ఒక్కదానివే వెళ్ళగలవు కదూ పద్మా! . . . చేరగానే వైరివ్వడం మరిచిపోకు." దాదాపు ముప్పై సంవత్సరాల యువకుడు కంపార్టుమెంట్ కిటికీ నానుకొని నిల్చొని, లోనున్న ఆ అందాల బొమ్మతో చెబుతున్న మాటలు వినిపించాయి.

అతడికేసి చూశాను . . . టెర్రీఉల్ గ్రేకలర్ సూటులో వైట్ టెర్లిన్‌షర్టు, బ్లూటై — నిగనిగ మెరుస్తున్న అంబాసిడర్ షూ, సిగరెట్ డబ్బా పట్టుకొన్న ఎడమచేతి రెండు వేళ్ళకి రాళ్ళ ఉంగరాలు, పొడుపుకు తగిన లావుతో ఎర్రటి శరీరం — మనిషిని చూస్తుంటే మంచి స్టేటస్‌లో ఉన్న ఆఫీసర్‌లా తోచింది.

"నిన్ను ఒంటరిగా ఇలా పంపడం ఇదే మొదటిసారి కదూ! . . . అందులోను అంతదూరం, పైగా రాత్రి ప్రయాణం . . . ఏం ఇబ్బంది పడతావోనని బెంగగా ఉంది . . .!" అతడి కంఠంలో ఆప్యాయతతో కూడిన ఆత్రత స్పష్టంగా ధ్వనించింది. 'ఆవిడ ఊరు చేరాక క్షేమంగా చేరినట్లు టెలిగ్రామ్ ఇస్తుందో లేదో తెలియదు కాని, అంతవరకు ఇతడి ప్రాణం తహతహలాడిపోవడం మాత్రం ఖాయం' అనిపించింది, అతడు చెప్పినతీరు చూస్తే!

"ఫరవాలేదండీ! ఇక్కడ బెర్తుపై పడుకొని, రేపు ఉదయం అక్కడ దిగిపోవడమేగా!" . . . కోయిలంటి సమాధానం వినిపించింది.

అప్పటివరకు ఆ సంభాషణ వింటూ నిల్చున్నవుడు, ఓసారి లోనివ్యక్తికేసి నిశితంగా చూడాలనుకోవడం మానవనైజం. కిటికీగుండా ఆవతలి స్త్రీమూర్తిని పరిశీలనగా చూశాక, నా కనురెప్పలు మూతబడలేదు. సభ్యత అన్నది మరిచి రెప్పవాల్చకుండా అలాగేచూస్తూ ఉండిపోయాను కొంతసేపు . . . సుమారు ఇరవై రెండు సంవత్సరాలు నిండి ఉంటాయి. ఆ అందాల రాణికి! అలాంటి ఛాయతో నే నెప్పుడూ ఓ మనిషి (స్త్రీ) ని చూచిఉండని మాట నిజం. లేత పసుపు పచ్చని మెరుగుతో కూడిన తెల్లని ఛాయతో శరీరం మిలమిలా మెరిసిపోతూంది. బహుశా ఆవిడ విగ్రహం తయారుచేసేప్పుడు బ్రహ్మదేవుడు బంగారు కరిగించిన మూసలో పోతపోశాడేమో? ఆ రంగుకి మాచింగ్‌గా నల్లని ఎల్సార్ చీర — లేత గులాబీరంగులో నెక్ నైలెక్స్ చోళీ — ఎడమచేతికి సన్నని రిస్టువాచీ, కుడిచేతికి పచ్చని గాజులు — చెవులకు తెల్లటి



ముర్యాం లోకులు — ఆవిడ అందానికి తగిన ట్లున్నాయి . . . ఐటెక్స్ దిద్దిన విశాల నేత్రాలు, చక్కని నాసిక, ధనస్సులా వంపు తిరిగిన ఎర్రని పెదాలు తాకితే కందిపోయేట్లున్న బుగ్గలమీద నవ్వినపుడు పడే అందమైన సొట్ట! . . . ఆవిడను చూచిన ఎవరైనా, ఒక్కక్షణం తమను తాము మరిచిపోయి మరీ మరీ చూస్తారనటం — ఆవిడ అందానికి కొలత ఐద్దు! అంత అందమైన ఆ స్త్రీ ఏ మగాడివైపు ఐనా అరమోడ్పుగా చూచి, అవతలి వ్యక్తి కండ్లలోకి చూస్తూ ఓ క్షణం చూపు కలిపిందంటే — అతడు అమాంతం పిచ్చివాడై ఆవిడ వెంట పడతాడేమోనని కూడా అనిపించింది.

ప్రేమ కదిలేముందు పక్కకవచ్చునుకే అని, అక్కడే నిల్చుని వారి సంభాషణ వినసాగాము. తాలాగే ఏంతోనుంది ఆ కంపార్టుమెంటు ముందు ఇటూ అటూ పని ఉన్నట్లు తారట్లాడడం నేను గుమనించ పోలేదు. . .

"ఛీ! ఈ వెధవ ఇన్స్పెక్షన్ సమయానికి రావాలా వద్మా? . . . లేకుంటే ఇద్దరం కలిసి వెళ్లి ఉండేవాళ్లం కదూ! . . ."

అతడి ముఖంలోని భావం చూస్తే, ఆ స్త్రీ

క్షన్‌కు వచ్చిన ఆఫీసర్ మీద నాకూ కోపం వచ్చింది. ఆవిడను ఒంటరిగా పంపడానికి అతడెంత బాధపడు తున్నాడో అతడి మాటలే చెబుతున్నాయి . . .

"ఫరవాలేదండీ! ఆమాత్రం వెళ్లలేనా ఏమిటి?"

"మాడు పద్మా! ఈ రాత్రి భోజనానికి ఐటమ్స్ వీ లాస్కెట్‌లో ఉన్నాయిగా! ఎక్స్‌ప్రెస్ రేపు ఉదయం ఆరుగంటల ప్రాంతంలో ఒంగోలు వెడుతుంది. ప్లాటుఫారమ్ మీదనే కాఫీ, టిఫిన్ అమ్ముతుంటారు. కంపార్టుమెంటులో కూర్చునే తీసుకోవచ్చు. . . ఆఫ్ కోర్స్ — ఉదయం తొమ్మిది గంటలకల్లా నెల్లూరు చేరుకొంటావు —" ఇంతలో అతడి దృష్టి దూరంగా వెడుతున్న పండ్ల బండివైపు పోవడంతో, చెప్పడం ఆపి, త్వరత్వరగా అటు వెళ్లాడు.

ఆ అవకాశాన్ని జారవిడుచుకోకుండా, మరోసారి కిటికీద్వారా ఆ స్త్రీమూర్తిని చూడసాగాను. . . భార్యను ఒంటరిగా పంపడానికి అతడు మనసులో బాధపడిపోతూ, ఆవిడ దూరప్రయాణంలో ఇబ్బంది పడుతుందేమోనని బెంగపడిపోతూ, ఆదుర్దా, ఆప్యాయత కన్పరుస్తున్నా, భర్త మాటలకు తగిన భావం ఆవిడ ముఖంలో నాకు కన్పించలేదు. చాలా నిర్లిప్తంగా కూర్చున్నట్లు తోచింది.

రెండు చేతుల నిండుకూ కొన్ని ఆ పిల్సు, బత్తాయి పండ్లు తీసుకొని వచ్చాడు అతడు.

"ఇదుగో పద్మా! ఇవి ఉంచుకో! . . . ఇంకేమైనా తీసుకురానా?" వాటిని అందించాడు.

" . . . " గాజుల గలగలతో రెండు సున్నితమైన తెల్లని చేతులు ఆ పండ్లు అందుకొని వెనక్కు వెళ్లి పోయాయి.

"రేపు ఉదయం స్టేషను కెవరైనా వస్తారా నిన్ను తీసుకువెళ్లడానికి?" అతడు అడిగాడు.

"వస్తారులెండి! . . . రాకపోయినా పుట్టి పెరిగిన నెల్లూరులో నాకు కొత్త ఏముంది?"

"రేపు రాత్రి వివాహం అయిపోగానే, ఒకటి రెండు రోజుల్లో తప్పక తిరిగి వచ్చేస్తావుగా పద్మా! నీవు వచ్చేంతవరకూ నానిక్కడ కాలూ—చేయి ఆడదు సుమా! . . . ఆc! అన్నట్టు — మీ శేఖరం బావ అక్కడే ఉన్నాడుగా! మద్రాస్‌నుండి రఘుపతి, ఇంకా వేణు, భారతి — అందరూ వచ్చేసి ఉంటారను కొంటాను. . . అక్కడికి వెళ్లాక ఆ బావగార్ల సంద డిలో నేను నీకు ఎన్నాళ్లకు జ్ఞాపకం వస్తానో?" . . . చివరి మాటలు అంటున్నప్పుడు, హఠాత్తుగా అతడి ముఖంలో ఇదివరకటి నవ్వు మాయమైంది. కంఠం కూడా కాస్త మారింది.

జవాబు ఏంచెప్పుతుందోనని చూశాను.

లోనుండి జవాబు రాలేదు, ఓ సన్నని చిరునవ్వు తప్ప! కానీ ఆ నవ్వు నిర్జీవంగాను, పేలవంగాను, బలవంతంమీద తెచ్చుకున్న నవ్వులాను తోచింది. . .

గార్డు విజిల్ ఇచ్చాడు.

సూట్‌కేసు కంపార్టుమెంటులోనికి తీసి, డోర్‌వద్ద నిల్చున్నాను.

ప్లాటుఫారంమీద కోలాహలం మరింత పెరిగింది. హరిగెట్టే వారి హడావిడి — "ఒక్సీ ఆవో చల్తీహై గాడీ!" లాంటి అరుపులు, కేకలు.

# గాంధీజీ సూక్తులు



సత్యం

సత్యం లేనిచోట నిసలైన జ్ఞానంకూడా ఉండదు.

• • •

నిజాయితీ శక్తి

అనుమానద్వేషాల్ని పరిమార్చగలిగినది మన నిజాయితీ ప్రవర్తనే.

✱ ఇది గాంధీజీ శతజయంతి సంవత్సరం ✱

కాని నా దృష్టిమాత్రం డోర్ పక్కన కిటికీవద్ద నుండి తప్పలేదు.

"పద్మా! మరచెంబులో నీళ్ళున్నాయా? లేకపోతే ఇలా ఇవ్వు, పట్టుకొని వస్తాను" అన్నాడతడు లోనికి చేయి చాపుతూ.

"వద్దులెండి! ఉన్నవి చాలు . . . విజిల్ ఇచ్చారు. ట్రైన్ కదులుతుందేమో? మీరు వెళ్లిరండి ఇక!" తల కిటికీలోనుండి వెలుపలికి పెడుతూ చెప్పింది.

"జాగ్రత్త పద్మా! మూడు నాలుగు రోజుల్లో తప్పక తిరిగి వచ్చేస్తావుగా! . . ." కదిలి వెడుతున్న ట్రైనుతోటి నడకవేగం పెంచుతూ, కూడా నడుస్తూ చెబుతున్నాడు అతడు.

"అలాగేలెండి! మీరిక నిలవండి! . . ."

"సరే ఉంటాను మరి! . . . ఉండనా ఇక! . . . " అంటూనే, ఎక్స్‌ప్రెస్ ప్లాటుఫారమ్ దాటి స్పీడు పుంజుకొనే వరకు, జారిపోతోన్న ఉలెన్‌ప్యాంటును లాక్కుంటూ పరుగెడుతూ ఏదో చెప్పాడు. కాని రైలు శబ్దంలో అతడి మాటలు కలిసిపోయాయి.

ట్రైన్ ప్లాటుఫారం దాటింది. తల కిటికీలోనుండి లోపలికి తీసుకుంది ఆవిడ. దూరంగా నిల్చిపోయిన అతడినే చూస్తూ డోర్‌వద్దనే నిలబడ్డాను. ఆవిడ చాలా అదృష్టవంతురాలనిపించింది. కేవలం అంత అపూర్వమైన అందం కలిగి ఉండటం మాత్రమే కాదు అదృష్టం! భర్త చేత అంతగా ఆరాధింపబడటం! పువ్వుల్లో పెట్టి పూజించడం, అపురూపంగా చూచు కోవడం అంటే ఇవే కాబోలు! . . .

ప్లాట్‌ఫారమ్ కనుచూపుమేర దాటింది. సూట్‌కేసు ఎత్తుకొని కంపార్టుమెంటులోకి నడిచాను. టికెట్ మీద నెంబరుచూచి, బెర్తు వెతికే సరికి ఆశ్చర్యమె కాకుండా చాలా సంతోషం కూడా కలిగింది, కారణం ఆమెకు ఎదురు బెర్తు నాది కావడం!

స్లీపర్‌కోచ్ అయినా, సాయంత్రం వేళ అవడం మూలాన సిటింగ్ నిండుగా ఉంది. ఆవిడకు పక్కగా ఓ చిన్న బిడ్డతల్లి, మరిద్దరు పిల్లలు, ఆ పక్కగా పేపరుతప్ప ప్రపంచాన్ని పరికించని కళ్ళజోడు పెద్ద మనిషి . . . రెండు వరసల మధ్యగా పెట్టెలు, బుట్టలు, ఇంకా బోలెడు లగేజీ . . .

సీట్లో కూర్చుని, సర్దుకొన్నాక ఎదుటి సీటువైపు చూశాను. ఆవిడ ముఖంలో విసుగు, నిర్లిప్తత తప్ప మరే భావమూ తోచలేదు. కొంత ఆశ్చర్యం వేసింది నాకు. భర్త చూపిన ఆప్యాయతకు ప్రతిగా ఆవిడలో సంతోషము, అతడు కనుమరుగవుతూంటే అతడికోసం ప్రేమగా చూపులు, కనుచూపు దాటాక ఆతడి మాట లను తల్చుకొని లోలోన మురిసిపోవడము, ఇవేమీ లేకపోగా, ఏదో బాధ ఆవిడలో స్పష్టంగా కన్పించింది.

ఇంతలో పక్కగా కూర్చొన్న స్త్రీ ఒడిలో పాలు తాగుతున్న బిడ్డ ఉన్నట్టుండి పడుకొని కాళ్ళతో తన్ని, మోచేయి, బిడ్డ పాదాలు ఆవిడకు తగిలాయి. వెంటనే, ఎవరూ ఊహించని విధంగా తల్లిమీద, బిడ్డమీద గట్టిగా విసుక్కుంది. పసిబిడ్డ కిలకిలమని నవ్వుతూ ఉండగా చూడలేక, విసుక్కున్న సాటి స్త్రీ వంక ఓ సారి విడ్డూరంగా చూచి, బిడ్డను మరింత పొందికగా పట్టు కొని కాస్త జరిగి కూర్చొంది తల్లి . . .

తదేకంగా ఎదటి వ్యక్తివైపు చూస్తుంటే, నాకెం దుకో ఎప్పుడో బాగా పరిచయమున్నట్లు అనుమానం కలిగింది. మళ్లీ మళ్లీ చూశాను. . . చూచి ఆలోచించాను. . .

అవును! . . . ఆవిడ పద్మేనా! . . . [illegible] ప్రభాకర్ చెల్లెలు! . . . తాము [illegible] చదివే రోజుల్లో ఆ అమ్మాయి [illegible] కాబోలు చదువుతూ [illegible] పన్నెండు పదమూడేళ్ల వయస్సు [illegible] దాటి యౌవనంలోకి [illegible] చాలా అందంగా ఉండేది [illegible] ఒయ్యారం పోయి, [illegible] "[illegible]" అని పిలిచేవారిని. [illegible] ఆగంగా, ఆకర్షణీయంగా [illegible] పెండ్లి

చేసుకోబోయేవాడు చాలా లక్కీ ఫెలో అయి ఉండాలి . . . నేనే ఐతేనా, ఓ అద్దాల మేడ కట్టించి, అందు మధ్య హాలులో ఓ గాజు పలకల కేసు అమర్చి, ఈ అందాల భరిణనుదాచి, కలకాలం కాపాడుకొనేవాడిని' . . . అను కొంటూ ఉండేవాణ్ణి అప్పుడప్పుడూ . . . ఆ తరవాత కొన్నాళ్లకి — పి యు సీ చదివేటప్పుడు మా నాన్న గారికి బదిలీ కావడంతో నెల్లూరు నుండి వెళ్లిపోవడం జరిగింది—

అవును! . . . ఈవిడ పద్మలతే! సందేహం లేదు. ఆ రోజుల్లో నేను ఊహించినదానికంటే ఎన్నోరెట్లు అందంగా తయారయింది. వయసుతోబాటు సౌందర్యం మరింతగా పెరిగింది కాబోలు!. . .

ఆలోచనల నుండి తేరుకొని పద్మలత వైపు చూశాను. ఆవిడ దృష్టి ఎదురుగా బెర్తుమీద ఉన్న నా సూట్‌కేస్‌పై పెయింట్ చేయబడ్డ నా పేరు మీద ఉండటం గమనించాను. ఆ పేరును రెండు మూడు సార్లు పెదవుల మధ్య గొణుక్కొని, నా వైపు చూసింది. పద్మలతలోను నన్ను గురించిన జ్ఞాపకాలు కదలాడి ఉండవచ్చు. కొంతసేపు అలాగే గడిచింది కాలం.

కళ్లజోడు మేష్టారు పేపరు మడిచి, మరేదో మాగ జైన్‌లో తలదూర్చాడు. ఆయన పక్కన పిల్లలు తూగుతున్నారు. బిడ్డను ఒడిలోనే నిద్రపుచ్చుతూంది తల్లి. . . నా పక్కసీట్లోని సింగ్‌జీ, మరో తమిళుడు ఏవో రాజకీయాలను గురించి అనర్గళంగా వాదించు కొంటున్నారు, రైల్వే ఇంగ్లీషులాంటి భాషలో! . . .

పద్మలతను గూర్చి నాలోని ఉత్కంఠను దాచుకో లేక, మెల్లిగా పలకరించాను.

"ఎక్స్‌క్యూజుమీ! . . . మీరు ప్రభాకర్ సిస్టర్ అనుకొంటాను."

"అవునండి! మీరు వలివి మోహన్ కదూ?" వెంటనే జవాబిచ్చింది ఆవిడ.

"అఫ్‌కోర్సు — మీరింతసేపు చూసిన నా సూట్‌కేసుమీది పేరు మీకా సంగతి సులభంగా చెబుతుంది లెండి" కాస్త కులాసాగా అన్నాను.

"కాదులెండి. మీరు నాకు గుర్తున్నారు" పద్మలత ముఖంలో కాస్త మార్పు కనిపించింది. నిర్లిప్తత కొద్దిగా సడలి, చిన్నగా నవ్వింది.

మేమిద్దరం పలకరించుకోవడం చూచి, నా పక్క సీట్లోని వాళ్లు సంభాషణ ఆపి మావైపు ఓసారి మార్చి మార్చి చూసి మళ్లీ వాళ్ల రాజకీయపు గొడ వల్లో పడిపోయారు.

"పది సంవత్సరాల క్రితం విడిపోయామనుకొంటాను మనం! ఒకవేళ ఒకరి నొకరు గుర్తుపట్టలేకపోయినా ఆశ్చర్యమేమీలేదు లెండి. . . . ఇంతసేపు గ్రహించిన దాన్నిబట్టి — మీకు పెళ్లయిందనీ, మీవారితో బాటు హైదరాబాద్‌లో ఉంటున్నారని తెలుసుకో గలిగాను . . . ఎన్నాళ్లుగా ఉంటున్నారిక్కడ?"

"సుమారు ఓ సంవత్సరం క్రితమే మా మారేజ్ అయింది. వారు ఇక్కడ మిలిటరీ ఆఫీసరుగా ఉంటు న్నారు . . ." భర్తను గురించి చెబుతున్నప్పుడు పద్మలత ముఖంలో మళ్లీ ఇదివరకటి ఉదాసీనత తొంగిచూసింది.

"ఐ సీ! . . ."



భారత ప్రధాని

చిత్రం—ముద్దా పార్వతీశం (మద్రాసు—4)

"మీరూ ఇక్కడే ఉంటున్నారా?" నన్నుగూర్చి పద్మలత ప్రశ్న!

"ఇటీవలే యూనివర్సిటీ కాలేజీలో ఇంగ్లీషు లెక్చరర్‌గా చేరాను . . . ఆ! అన్నట్లు — మీ ప్రభాకర్ ఎలా ఉన్నాడు? ఏంచేస్తున్నాడు? . . . పెండ్లయిందా వాడికి?"

"ఇండియన్ ఏర్‌లైన్స్‌లో ఇంజనీరుగా బెంగు తూరులో ఉంటున్నాడు. ఇంకా పెళ్లవలేదు లెండి!"

". . ."

". . ."

ఆ తరవాత మా ఇద్దరి సంభాషణ అనేక విషయా లపై సాగింది. మా చిన్నతనం ముచ్చట్లు, స్కూలు కబుర్లు, చాలా చాలా సంగతులు చెప్పుకొన్నాం! కాలం గడిచేకొద్దీ ఆవిడలో నిర్లిప్తత తగ్గి కులాసాగా మారింది. గంట తొమ్మిదయింది. ఎక్స్‌ప్రెస్ 'కాజీపేట' జంక్షనులో ఆగింది. నా పక్క సీట్లో ఉన్న తమిళుడు, సింగ్‌జీ దిగి వెళ్లారు. ఎదురుగా ఉన్న ఫ్యామిలీ వాళ్లు కూడా తమ తమ బెర్తుల్లోకి సర్దు కొన్నారు. కూర్చొని తూగుతున్న పిల్లలని, కింద ఓ ప్రక్కగా బెడ్‌షీట్‌పరిచి పడుకోబెట్టింది పద్మలత పక్కనున్న స్త్రీ.

సూట్‌కేస్‌లోనుండి టర్కీటవల్ తీసి [illegible] పడవేసి, కిందికి వెళ్లబోయాను.

"భోజనానికేనా వెడుతున్నారు?" [illegible] వాడినట్లు పద్మలత ప్రశ్నతో ఆగాను.

"అవును! భోజనమంటూ కాకపోయినా ఏదో తిని కడుపు నింపుదామని . . ."

"భలేవారే! నా విషయం పట్టించుకోకుండా వెళ్లిపోతున్నారే?" బుగ్గమీద చిన్న సొట్టపడేలా అందంగా నవ్వింది.

"అయామ్ సారీ! . . . [illegible] మరచెంబు నిండుగా ఉన్నాయి కదా!" ఆ రెంటినీ చూపుతూ అన్నాను.

"అందుకే మిమ్మల్ని వెళ్లవద్దంటున్నాను . . .

కూర్చోండి! ఇద్దరం ఇక్కడే తిందాం" అభ్యర్థనలో కూడా అధికారంతో శాసించగల నేర్పు ఆడదానికే ఉంది. . . వెళ్ళే ప్రయత్నం వెంటనే మానుకొన్నాను.

ఓ ఇరవై నిమిషాల తరవాత రైలు మళ్లీ బయలు దేరింది.

రకరకాల టాపిక్స్ అన్నీ అయిపోవడంతో మా సంభాషణసలచబడింది. బాగ్‌లో నుండి ఏదో నవల తీసుకొంది పద్మలత. ప్లాటుఫారమ్ మీద కొన్న వారపత్రిక తీసి చూడసాగాను. . .

సుమారు అర్ధగంట గడిచింది.

"ఛీ! ఛీ!" అంటూ పద్మలత చేతిలోని నవల విసిరికొట్టేసరికి, తలఎత్తి అటువైపు చూశాను. ఆవిడ ముఖంలో ఇంతకితం రైలు ఎక్కినపుడున్న భావం మళ్లీ నిండుగా ఆవరించుకొంది. ఉన్నట్టుండి ఆవిడ అలా ఎందుకు మారిపోతుందో తోచలేదు.

"భోజరాజా — మంచెమీది బ్రాహ్మణుడు" కథ జ్ఞాపకం వచ్చింది నాకు.

"ఏమిటండీ? నవల బోర్‌గా ఉందా?" విసుగుకు కారణమేమిటోనని అడిగాను.

"బోర్ మాత్రమే కాదు, అంతా అవాస్తవికత, అసహజత! కొందరు రచయితలు లోకంలో జరిగే విషయాలుదాచి, ఊహాలోకంలోని మనుష్యులు, స్వభావాలు గూర్చి ఎందుకు వ్రాస్తారో అర్థంకాదు."

ఆ నవలను చేతిలోకి తీసుకొని చూశాను. హైదరాబాద్‌లోనే నాతోబాటు పనిచేస్తున్న ఓ స్నేహితుడు వ్రాసిన నవల అది. దాన్ని గురించి నాకు బాగా తెలుసు. అందులో 'వనమాల' అని ఓ అందమైన స్త్రీ ఉంటుంది. ఈ అందమైన పద్మలతకు సరిపోవచ్చు ఆ వనమాల అందం, రచయిత చేసిన వర్ణన ప్రకారం! . . . అలాంటి వనమాల తాను ప్రేమించిన వ్యక్తిని వివాహం చేసుకోలేక, పెద్దవాళ్లు కుదిర్చిన వ్యక్తికి భార్య అవుతుంది. అతడు వనమాల అందానికి మురిసిపోయి, ఆరాధిస్తాడు. అపురూపంగా చూచుకొంటాడు. రచయిత భాషలో చెప్పాలంటే వనమాలను పువ్వుల్లోపెట్టి పూజించేవాడని చెప్పాలి. కొన్నాళ్ళకు ఉన్నట్టుండి అసలు సంగతి తెలిసిపోతుంది. ఆ అఘాతం భరించలేక అతడు పిచ్చివాడైపోతాడు. . ఆ తరవాత ఇంకేవో పాత్రలతో మరింకా కొనసాగుతుంది నవల! ...

"ఇందులోని వనమాల లాంటి వాళ్ళు లోకంలో ఉండవచ్చుగాని, వనమాల భర్తలాంటి వ్యక్తులు ఊహాలలో తప్ప వాస్తవంగా ఉండరేమో నాటికొకళ్లైనా?"

"ఏం? అలా అంటున్నారు" పద్మలత అభిప్రాయమేమిటో తెలుసుకోవాలనిపించింది.

". . ." ఆవిడ జవాబు చెప్పలేదు. అప్పుడింకా ఏదో పెదవుల మధ్య గొణుక్కొంది.

"ఏమిటి ఆలోచిస్తున్నారు?" మళ్లీ అడిగాను, కాస్త మెల్లిగా.

"వివాహంకాని ప్రతి యువకుడు అందమైన భార్య రావాలని కోరుకొంటాడు. కలలు కంటాడు. ఆ అందాన్ని, అందాల పోగును తానెలా ఆరాధిస్తాడో ఊహించి తీయని ఊహాలలో తేలిపోతాడు. . . అత్యంత సౌందర్యంగా ఉన్న అమ్మాయినే వివాహం చేసుకొన్నాడనుకొందాం! ఆ తరవాత అతడిలో మార్పు కలుగుతుంది. ఏ బలహీన క్షణంలోనో తన భార్యపై అనుమాన బీజం మొలకెత్తుతుంది. కారణం — ఆవిడ అతిరూపవతిగా ఉండడమే! లేని అపోహలు అతడిలో రూపుదాల్చుతాయి. ఆ అందంచేత ఎవరెప్పుడు తనకు ద్రోహం తలపెడతారనో లేక తన భార్య తనకు అన్యాయంచేసే ఆలోచనలో ఉంటుందనో — ఇలాంటి లేనిపోని అనుమానాలతో తను సుఖపడలేడు, ఆవిడను సుఖపెట్టలేడు. పైగా తన అనుమానపు చూపులు ఆవిడ హృదయాన్ని రంపపుకోత కోస్తాయని గ్రహించలేడు. చివరికిద్దరికీ మిగిలేది అశాంతి . . . అందరు అలా ఉంటారని కాదు, నేననడం. 'వనమాల' లాంటి అత్యంత రూపసి విషయం చెబుతున్నాను."

ఈ మాటలు చెబుతున్నకొద్దీ పద్మలత ముఖంలోనూ, కంఠస్వరంలోను క్రమేపీ మార్పు రాసాగింది. మరికొంతసేపట్లో వర్షించబోయే మేఘంలా కనపడింది. ఆ సాయంత్రం ట్రైను ఎక్కినప్పటినుండి చూచిన విషయాలు, ఇప్పుడు పద్మలత చెప్పిన మాటలు కలిపి — ఆవిడ బాధకు కారణ మిది కాబోలునని నాలో ఓ సందేహాన్ని రేకెత్తించాయి. ఎందుచేతనంటే నవలలోని 'వనమాల' అందానికి ఏమాత్రం తీసిపోదు పద్మలత. ఆవిడకేసి నిశితంగా చూశాను.

"నా మాటలు ఆశ్చర్యంగా తోస్తున్నాయి కదూ మీకు? కొన్ని నిజాలు చేదుగానే ఉంటాయిలెండి."

"ఏమో! నేను నమ్మలేను. నవలలోని విషయమే నిజమని నా భావన. . . అందుకు తార్కాణంగా — మాటవరసకి మీరే కన్పిస్తున్నారు. మీ వారు మీ ఎడల చూపిన ఆప్యాయత, ఆదరణ— మరీ చెప్పాలంటే ఆరాధన చూచి మీరు చాలా అదృష్టవంతురాలని అనుకొంటున్నాను" నాలో పొడసూపిన అనుమానమే నిజమైతే, నా మాటలకు ఆవిడ ఇచ్చే సమాధానంతో తేలిపోతుంది.

జవాబుకోసం పద్మలత కేసి చూశాను.

నా ఊహ నిజమే అయింది. రాబోయే ఏడుపును ఆపుకొనేందుకు ఆవిడ చేసిన యత్నం వ్యర్థమైంది. ముఖంమీద కప్పుకున్న వేళ్ల మధ్యనుంచి, చెంప



మీద జారుతూన్న కన్నీటి బొట్లు స్పష్టంగా చూడ గలిగాను.

"అయామ్ సారీ! . . ." ఆవిడ అంతగా బాధ పడుతుందనుకోలేదు నేను.

". . ." పక్కగా తిరిగి కన్నీళ్లు తుడుచుకొంది. తెచ్చిపెట్టుకొన్న గాంభీర్యంతో ఓ చిరునవ్వు నవ్వి వాతావరణాన్ని మార్చాలని ప్రయత్నం చేసింది. కాని విఫలమైంది.

కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా గడిచాయి.

"మీకు నిద్రరావడం లేదా?" టాపిక్ మార్చ డానికే అడిగినట్లుగా తోచింది, పద్మలత అడిగిన తీరుచూస్తే.

"ప్రయాణంలో అంత త్వరగా నిద్రపోలేను నేను."

". . ."

"చూడండి మిసెస్ పద్మలతా! మీరేమీ అనుకోక పోతే ఒకమాట! చిన్ననాటి స్నేహితుడుగా అడుగు తున్నాను. ఇందాకటి మీ బాధకు కారణమేమిటో తెలుసుకోవచ్చా?" బెర్త్ మీద కాస్త ముందుకు వంగి కూర్చొని అడిగాను.

ఏదో ఆలోచిస్తున్నట్లుగా శూన్యంలోకి చూసి, ఓ రెండు నిమిషాల తరవాత జవాబు చెప్పింది పద్మలత.

"చెబుతాను మోహన్! . . . పెళ్లయి ఇక్కడికి వచ్చిన ఈ సంవత్సరంగా నా గుండెల్లో రేగుతున్న మంట ఆప్తులతో చెప్పుకొంటేనైనా కొంత చల్లారి, కాస్త హాయిగా ఉంటుందేమో! . . . నేను చాలా అదృష్టవంతురాలినని మీరు ఇంతక్రితం అన్నారు కదూ! కానీ నేను చాలా దురదృష్టవంతురాలినని చెబితే నమ్మలేరు. . . ఈ సాయంత్రం స్టేషనులో మావారు నాతో మాట్లాడిన తీరు, చూపిన ఆప్యాయత చూసి, మీరలా అభిప్రాయపడడంలో పొరపాటు లేదు. కాని అదంతా 'షో' . . . !"

ఆ మాట విని విస్తుపోయాను నేను.

"నిజం! . . . నా అందాన్ని గూర్చి నేను చెప్పుకో వడం స్వోత్కర్ష అవుతుంది. ఇలాంటి ఈ అందమైన భార్యను ఎలా అపురూపంగా తను చూచుకొంటు న్నాడో ఇతరులు గుర్తించడంకోసం! . . . నేనో విషయం చెప్పనా నళినీమోహన్! పంచరంగుల చిలకను పంజరంలో పెట్టి పెంచుతారు మోజు ఉన్నవాళ్లు. పంజరంలోని చిలకకు అన్ని సౌకర్యాలూ ఉంటాయి స్వేచ్ఛతప్ప. మిత్రులు, పరిచయస్థులు వచ్చినప్పుడు అందాల చిలకను అందరికీ చూపి, దాని అందాన్ని — ముద్దుమాటలను నలుగురూ మెచ్చుకొన్నప్పుడు పొంగి పోతారు. అతిథులు వెళ్లిపోయాక పంజరం తలుపు మూతబడుతుంది. స్వేచ్ఛతప్ప, మరి తక్కినవన్నీ అన్ని వేళలా అమర్చబడతాయి. ఏ క్షణంలోనైనా అందాల చిలక పంజరంనుండి తప్పించుకొందామని ప్రయ త్నిస్తుందనో లేక చిలక అందాన్ని మెచ్చిన వారెవరైనా, దాన్ని పొందాలని ప్రయత్నిస్తారనో వారి మనసులో భయం, అనుమానం వేస్తూనే ఉంటుంది. ఆ భావం నిరాధారం కావచ్చు! అది వేరు విషయం. అందుకే పంజరాన్ని అతి జాగ్రత్తగా కాపాడుకొంటారు. . . అలాంటి బంగారు పంజరంలోని చిలకను నేను. ఒక్కటే తేడా — ప్రాణంతోబాటు మనస్సు ఉండడం!"


పద్మలత చెప్పిన పోలికను అర్థంచేసుకొనేసరికి, నా మనసు చలించింది. ఆవిడపై ఎంతో జాలి కలిగింది కూడా.

"మా పెళ్లయి, ఇక్కడికి వచ్చిన కొత్తలో స్నేహితులిచ్చిన ఎన్నో పార్టీలకు మేమిద్దరం వెళ్లాము. అంతేకాదు. ఎన్నోసార్లు మిలిటరీ క్లబ్‌లో ఫంక్షన్సుకీ, మరెన్నో ఇతరచోట్లకీ వెళ్లాము. స్త్రీ, పురుషభేదం లేకుండా కలుపుగోలుగా, సోషల్‌గా తిరిగే ఆ సొసైటీలో నన్ను సగర్వంగా నలుగురికీ పరిచయం చేసేవారు. మిసెస్. పద్మలతారావ్ అందాన్ని చూసి, రావ్ అదృష్టాన్ని వాళ్లు పొగిడే మాటలకి పొంగిపోయేవారు ఆయన. ఆయనతో పరిచయం ఉన్న లేడీ ఫ్రెండ్స్ నన్ను చూశాక, "యు ఆర్ లక్కీ మిస్టర్ రావ్! అల వ్యంగా పెళ్లిచేసుకొన్నా చాలా బ్యూటిఫుల్ గర్ల్‌ని పొందగలిగారు" అన్నప్పుడు ఆయన తనువు పులక రించేది. పరిచయం చేయబడిన ఏ స్నేహితుడైనా నాకేసి చూసినపుడు — ఆయన నా కండ్లలోకి చూచేవారు — నేను ఆ వ్యక్తిని ఎలా చూస్తున్నా అని! ఆయన పెదవులు నవ్వుతూన్నా కళ్లలో గల అనుమానం, ఈర్ష్య నా మనసును కోస్తుందని గ్రహించలేకపోయారు. ఎవరినైనా పరిచయం చేసి నపుడు నేను వారితో ఎక్కువగా మాట్లాడ కూడదు. అవతలివాళ్లు ఏదైనా ప్రశ్నిస్తే, నేను, ఆయనకేసి చూడాలి, నా జవాబు ఆయన చెపుతారు . . . అంతే కాదు! ఆయన ఇంట్లోలేనప్పుడు ఏ స్నేహితులు వచ్చినా ఒంటరిగా ఉన్న నేను కనిపించి మాట్లాడ కూడదు. నౌకర్లు జవాబు చెప్పవలసిందే. ఆఖరికి బంధువులయినా సరే — వయసులో ఉన్న మగవా రెవరైనా వచ్చినప్పుడు, వారిని డ్రాయింగ్ రూమ్‌లో కూర్చోబెట్టి మాట్లాడవలసిందే తప్ప, లోపలికి తీసుకు వెళ్లి ఆప్యాయంగా కబుర్లు చెప్పుకొనే అర్హత నాకు లేదు. ఒకవేళ మరోవిధంగా ఆయన కంటబడితే, ఆ రాత్రి బెడ్‌రూమ్‌లో నేను ఎదుర్కొనే ప్రశ్నలకు జవాబు చెప్పేసరికి నా అభిమానం చచ్చిపోతుంది . . . ఓ సారి ఏమయిందో చెప్పనా? — ఆయనకు 'కెప్టెన్ మూర్తి' అని సన్నిహిత మిత్రుడు ఉండేవాడు. అతడిది మన ప్రాంతం. చాలా సరదా మనిషి మూర్తి. మనవేపు మనుష్యులకు మల్లేనే మూర్తి నాతో ఎక్కువగా మాట్లాడడానికి ప్రయత్నించేవాడు. కానీ నేను సాధ్యమైనంతవరకు ఆ అవకాశం ఇచ్చేదాన్ని కాదు. ఒక రోజు సాయంత్రం మూర్తి ఆయనకోసం వచ్చాడు. ఆ సమయంలో ఆయన లేరు. వచ్చేవరకూ ఉంటానని కూర్చున్నాడు. మాటల మధ్యలో మూర్తి ఏదో జోక్ వినరడంతో ఇద్దరం నవ్వుకొంటున్నప్పుడు — గేటు వద్ద జీపు చప్పుడు గమనించలేదు . . . అంతే! ఆ రోజు తరవాత మూర్తి మా ఇంటికి మళ్లీ ఎప్పుడు రాలేదు. ఆయనకూ మూర్తికీ మాటలులేవని వారం రోజుల తరవాత నౌకరు ద్వారా తెలుసుకొన్న నేను చాలా బాధపడిపోయాను . . . దీన్నిబట్టి ఆయన తత్వం గ్రహించలేరా మోహన్?"

"సావుగంట ఆయన ప్రవర్తన చూపిన నేను —" ఏదో చెప్పబోయాను.

"అలా అనుకోలేరు కదూ! . . . ఈ ఒక్క విష యంలో తప్ప మిగతా ఎందులోను ఆయన్ని ద్వేషించ లేను. ఎంతో అభిమానిస్తాను. కోరుకొన్న వ్యక్తిని చేసుకోలేకపోయినా, వివాహం చేసుకొన్నాక మనసా భర్తను ఆరాధిస్తున్నాను. ఒంటరిగా ఇంట్లో ఉన్నప్పుడు ఆయన నా ఎడల ఎంతో అభిమానం, ఆప్యాయత చూపుతారు. కాని నలుగురిలో ఉన్నప్పుడు నన్ను, నా అందాన్ని ఎక్స్‌పోజ్ చేసి నన్నో పరీక్షకు గురిచేసి నట్లు బాధపెట్టడం నన్ను చిత్రహింసకు గురి చేస్తూంది. మొదట్లో అంతగా అనిపించకపోయినా రాను రాను, పరిచయం చేయబడిన ప్రతివాడు నా అందాన్ని నిశితంగా పరికించడం నాకూ ఇబ్బందిగానే

(తరువాయి 71 వ పేజీలో)



# పంచరంగుల చిలక

(15 వ పేజీ తరువాయి)

ఉండేది. నా అందాన్ని చూచి నలుగురూ మెచ్చుకోవాలని నేను కోరుకోను. కాని ఆయన తత్త్వం వేరు. తాను పొందగలిగిన అపూర్వ సౌందర్యరాశిని నలుగురూ మెచ్చుకోవాలి! కాని నేను ఎవ్వరితోనూ చనువుగా ఉండకూడదు. ఈ రెండింటి మధ్య నలిగిపోతూ మానసికంగా శాంతి, సుఖమూ లేకుండా బ్రతికేకన్నా మరణించడం మేలేమోననిపిస్తుంది నాకు ఒక్కొక్క సమయంలో . . ."

చెప్పడం ఆపింది కొంతసేపు, రాబోతున్న దుఃఖాన్ని అణుచుకొనే ప్రయత్నంచేస్తూ! పద్మలత కళ్లల్లోకి చూశాను. 'ఏ క్షణంలో పెల్లుబికి వస్తామా' అన్నట్లు కన్నీళ్లు దాగి ఉండడం స్పష్టంగా కనిపించింది.

"ఇటీవల జరిగిన మరో సంఘటన చెబుతాను. హైదరాబాద్‌లో ఏదో ఇంటర్వ్యూకోసం మా శేఖరం బావ వచ్చాడు. చిన్నతనం నుండి అనుకొన్న మాటలు నిజమై ఉంటే, నేను అతడి భార్యనయి ఉండేదాన్ని . . . బావ వచ్చినప్పుడు సంతోషంకంటే విచారమే కలిగింది నాలో. కారణం మళ్లీ చెప్పక్కర్లేదు కదా! ఎంత ప్రయత్నించినా బావను ముందు గదిలో కూర్చోబెట్టి నౌకర్లచేత అతిథి మర్యాదలు చేయించలేకపోయాను. చిన్ననాటినుండీ మామయ్యగారింట్లో పెరిగిన నేను బావను పరాయివాడుగా చూడలేకపోయాను. ఎన్నో నెలల తరవాత ఆ రోజు బావతోటి కబుర్లతో మనసు ఎంతో సంతోషంగా, తేలికగా అనిపించింది . . .

సాయంత్రం వంట గదిలో కాఫీ పెడుతున్నప్పుడు గుమ్మం దగ్గిరగా స్టౌ పక్కన పీట వేసుక్కూర్చుని ఏదో చిన్ననాటి విషయాలు చెప్పసాగాడు బావ. కబుర్లతో, నవ్వులతో చాలాసేపు గడిచింది. అయినా నాకు మనసులో ఓ మూల బిక్కుబిక్కుమంటూనే ఉంది, ఏ క్షణంలో ఆయన వస్తారోనని? కాని బావతో ఎలా చెప్పడం? ఫలితాన్ని కర్మకు వదలి ఊరుకొన్నాను... ఎందుచేతనో ఆ దినం మామూలుకన్నా ముందే వచ్చారాయన ఆఫీసునుండి! ఆయన బట్టలు మార్చుకొని వంటగది దగ్గిరికి వచ్చేవరకూ మేమిద్దరమూ కబుర్ల ప్రపంచంలో నుండి తేరుకోలేదు. కానీ మా సంభాషణలోని చివరి వాక్యాలు ఆయనకు వినబడే ఉంటాయి.

"నేను పెళ్లిచేసుకోకపోవడం వల్ల నీకు మేలే జరిగింది పద్మా! నాకన్నా హై స్టేటస్‌లో ఉన్న రావ్‌ని పెళ్లిచేసుకొని సుఖపడుతున్నావ్!" అన్న బావ మాటలకు —

"భర్త స్టేటస్‌లో స్త్రీకి సుఖముంటుందనుకోవడం పొరబాటు బావా! అర్థంచేసుకొని మెసిలే మనసులో ఉంది ఆడదానికి సుఖం. ఇది నీవు తెలుసుకోగలిగితే, నేను దురదృష్టవంతురాలినని గ్రహిస్తావు!" అన్న నా జవాబు కూడా ఆయనకు తప్పక వినిపించే ఉండాలి.

ఆ తరవాత బావ ఉన్న మూడు రోజులు ఆయన వంతు ఆయనా, నా వంతు నేను చాలా బాగానటించి వేశాము. కానీ ఆ పిమ్మట మరెన్నో రోజుల వరకు కూరగాయలు తరుగుతూ పొరబాటున నేను వేలు కోసుకొన్న దగ్గిరనుండీ, టెర్లిన్ షర్టు ఇస్త్రీ చేస్తూ నేను ఎలక్ట్రిక్ షాకు తిన్నప్పటివరకు — జరిగే ఎన్నో చిన్నా పెద్దా పొరబాట్లకి మా బావ నాకు గుర్తుకురావడం కారణం కాకపోయినా, ఆయన దెప్పుళ్లలో మాత్రం గుర్తుతెచ్చేవారు . . .

ఇప్పుడు నేను వెడుతున్నది మా మామయ్య కూతురి పెళ్లికి! రెండు రోజుల క్రితం వరకూ ఈ పెళ్లికి వెళ్లాలా, వద్దా అన్న సమస్య పై మాకిరువురికి రామ రావణ యుద్ధం జరిగింది. ఇద్దరం కలిసి పెళ్లికి వెళ్లి, ఐపోగానే తిరిగి రావాలని ప్రయాణం నిర్ణయమైంది. "వెళ్లనవసరంలేదు. గ్రీటింగ్ టెలిగ్రామ్ పంపేద్దాం" అన్నాను నేను. కాని ఆయన ఒప్పుకోలేదు. 'తను పంపలేదేమోనని మావాళ్లు అనుకొంటారేమో?' అన్న ప్రశ్న చాలాసార్లు ఆయన వేసుకొని ఉంటారు. నిన్న ఉన్నట్టుండి ఆయనకు ఆఫీసు ఇన్‌స్పెక్షన్‌కు బాస్ వస్తున్నట్లు తెలిసింది. లీవు కాన్సిల్ అయింది. . . ఫలితం నేను ఒంటరిగా పెళ్లికి ప్రయాణం కావడమే!"

మాటలు పూర్తయేసరికి గొంతు బొంగురుపోయింది. కళ్లలో దాగిన కన్నీరు ఆగలేదు. రెండు చేతులూ ముఖంమీద కప్పుకొని బెర్త్‌పై తలవాల్చేసింది ఏడుస్తూ!

". . ." ఏం చేయాలో తోచలేదు నాకు. ఆవిడ అంతగా కదిలిపోతుందని నేను అనుకోలేదు. పద్మలతకు ఓదార్పుగా ఏం జవాబు చెప్పాలో తెలియలేదు.

"చూడండి మిసెస్. పద్మా! . . ." ఆతరవాత మాటలు పెగలిరాలేదు. కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా గడిచాయి.

పద్మలత తల ఎత్తింది. ఏడుపును మింగేసుకొంటూ, చెంపలమీది చారలు కొన గోటితో తుడుచుకొని, పేలవంగా నవ్వింది. ఆంతర్యంలోని బాధ ఆ నవ్వులోని జీవాన్ని మింగేసింది.

"పునర్జన్మ అంటూ ఉంటే ఇంత అందమైన ఆడపుట్టుక కోరుకోను సుమండీ!" అంది.

"మరీ అంతగా బాధపడకండి!"

"పోనీలెండి! ఈ విషయం ఇంతటితో ఆపేద్దాం! గడవబోయే కొద్ది గంటల ప్రయాణం సరదాగా కబుర్లతో గడుపుదాం!"

మరో అరగంట సేపు ఏదో కబుర్లతో కులాసాగా గడిచిపోయింది. తరవాత ఇద్దరం నిద్రలోకి జారుకొన్నాం! . . .

మరునాడు ఉదయం తొమ్మిది గంటలకు నెల్లూరు స్టేషన్ చేరింది ఎక్స్‌ప్రెస్. తన లగేజీ తీసుకొని, నవ్వుతూ వీడ్కోలు చెప్పి వెళ్లిపోయింది పద్మలత. కానీ ఆవిడ ట్రైన్ దిగి వెడుతూ చెప్పిన చివరిమాటలు చాలాసేపటివరకూ నా చెవులలో రింగుమన్నాయి, "మీరు నా చిన్ననాటి స్నేహితులనీ, నాతోబాటు ఎదురు బెర్త్‌మీద ఇంతదూరం ప్రయాణం చేస్తున్నారనీ నిన్న సాయంత్రం హైదరాబాదు స్టేషనులో మా వారు ఏ కొద్దిగా గ్రహించగలిగినా, నా ప్రయాణం ఆగిపోయి ఉండేదేమో? . . ."

* * *

తెరమీద 'జనగణమణ' గీతంతో నా ఆలోచనలు వీడి, వాస్తవంలోకి వచ్చాను. విడిపోయేముందు ప్రభాకర్‌ను పద్మలత గురించి అడగకుండా ఉండలేకపోయాను.

"మీ సిస్టర్ పద్మలత . . ." ఏమి అడగాలోనని ఒక్క క్షణం ఆగాను.

నా నోటి వెంబడి ఆ పేరు రాగానే, నవ్వుతూ మాట్లాడుతున్న ప్రభాకర్ ఒక్కసారిగా కుంచించుకుపోయాడు.

"నీకు తెలియదా మోహన్! . . . సుమారు ఆర్నెల్ల క్రితం హైదరాబాదు వెళ్లాను. అప్పుడు పద్మలత బాగానే ఉన్నట్లు తోచింది. మా శేఖరం తెలుసుగా నీకు! వాడూ అక్కడే పనిచేస్తున్నాడు. . . సడన్‌గా ఈ మధ్య రెండు మాసాల ముందు పద్మలత ఆత్మహత్య చేసుకొంది, అదీ చాలా ఘోరంగా! శవాన్ని చూడలేకపోయాను. కిరోసిన్ పోసుకొని కాల్చుకొందిట . . . కానీ నా అనుమానం ఆ డెవిల్ — రావు కాల్చేసి ఉంటాడేమోనని?" అన్నాడు.

ప్రభాకర్ జవాబు విని స్థాణువు నయ్యాను నేను. ఆ నాటి రాత్రి ప్రయాణంలో ముఖంమీద చేతులు కప్పుకొని బెర్త్‌పై తలవాల్చి కుమిలిపోయిన పద్మలత రూపం కళ్లముందు మెదిలింది. అలాంటి అందం వికృతంగా కాలి మసిఅయిందని తల్చుకొనేసరికి ఒళ్లు జలదరించింది. పంచరంగుల చిలకలాంటి పద్మలతకు స్వేచ్ఛ లభించింది కదా అన్న సంతృప్తి కలిగినా, మరణంతోగాని అది లభించకపోవడం నాలో ఆవేదనను కలిగించింది.

ఆ అఘాతంనుండి నేను తేరుకొనేసరికి, "వస్తా బ్రదర్! వెళ్లేలోగా నా రూమ్‌కు తప్పకరా!" అని అడ్రసు ఇచ్చి వెళ్లిపోయాడు ప్రభాకర్.

స్నేహితులతోబాటు పెళ్లిఇంటి వైపు నడిచాను. కాని నా ఆలోచనలు పద్మలతను వీడలేదు. ఆవిడమీద ఎంతో సానుభూతి, జాలి కలిగింది! చిన్నతనంలో ఎక్కడో చదివిన శ్లోకపాదం గుర్తుకు వచ్చింది నాకు, "భార్యా రూపవతీ శత్రుః" అని! . . . అతి సౌందర్యవతి ఐన భార్యను పొందిన భర్తకా? లేక అంత సుందరమైన రూపాన్ని తనలో నింపుకొన్న భార్య ప్రాణానికా? — ఎవరికి శత్రువు ఆ అందం? . . . ★

సులభ వాయిదాల మీద

నెలస. రు. 15/- చెల్లుబడిమీద సౌండర్ జపాన్‌మాడెల్ పోర్టబుల్ ట్రాన్సిసర్ అఖిల ప్రపంచం, 3 బాండు, 8 ట్రాన్సిసర్లు, డబుల్ స్పీకర్.



అన్నిఖర్చులు కలుపుకు అదమైన 69 సం॥పు పర్సుడైరీతో వెల రు. 300/-లు. ప్రతి పల్లెకు, పట్టణానికి పంపవచ్చును. వ్రాయండి.

TOKYO AGENCIES (WAP)
Post Bag 11, New Delhi-1.